# 11. వస్త్రముల సమాపనాలు

**వస్త్రములు మరియు తంతువులు అనేక రకాలుగా ఉంటాయని మనము చూశాము. ఒకే రకం తంతువులతో రకరకాల వస్తువులను తయారు చేయవచ్చు. ప్రతి వస్త్రములకు వేరు వేరు నమూనాలతో మరియు వివిధ రంగులలో ఉంటాయి. ఇప్పుడు మనము దుస్తులను అందంగా ఎలా తయారు చేస్తారో చూద్దాం.**

**ఉద్దేశ్యం**

- సమాపనం అంటే అర్థం మరియు దాని యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుంటాము.
- దుస్తులపై అలంకరణ, అద్దకం మరియు బ్లాక్ ప్రింటింగ్ సృష్టించడం అర్థం చేసుకుంటాము.

**రండి చర్చిద్దాము :**

మీరు దుస్తులను కొనేటప్పుడు ఎలాంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తారు?

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

టెక్స్టైల్ పదం అంటే దారాలు, నూలు మరియు వస్త్రం యొక్క పూర్తి అధ్యయనం అని అర్థం. వస్త్రాల యొక్క రూపం, రంగు మరియు నాణ్యతను పెంచడానికి చేసే అలంకరణను సమాపనం అని అంటారు. వస్త్రాలకు సమాపనం చేయడం వల్ల వాటి యొక్క రూపం మరియు స్పర్శలో నునుపుతనం వస్తుంది. వస్త్రాలను ఉపయోగించినప్పుడు వాటి దృఢత్వము పెరుగుతుంది. సమాపనాల వల్ల దుస్తులను శుభ్రపరచడానికి లేదా ఇస్త్రీ చేయుటకు ఉపయోగపడుతుంది. సాధారణ ముద్రణ వస్త్రాలను ఆకర్షణీయంగా, అందంగా చేయడానికి రసాయన పదార్థాలతో రంగులు అద్దడం, ప్రత్యేక డిజైన్లను ముద్రించడం లాంటివి సమాపనాలలో చేర్చబడుతుంది.

**ఆక్టివిటి-1 : బ్లాక్ ప్రింటింగ్**

మీరు ఎన్నో రకాల డిజైన్లు ఉన్న వస్త్రాలను చూసి ఉంటారు. వాటిలో కొన్ని బ్లాక్ ప్రింటింగ్‌వి కూడా ఉంటాయి. ఇక్కడ మనము మన ఇంటిలో దొరికే కొన్ని కూరగాయలు లేదా కొన్ని వస్తువులతో బ్లాక్ ప్రింటింగ్ చేయడం నేర్చుకుందాం.

సామాగ్రి : 25×25 సెం.మీ. తెల్లని వస్త్రము, పోస్టర్ రంగు, పెయింటింగ్ బ్రష్, ఒక ప్లేట్, బెండకాయ, క్యాప్సికం లేదా ఆలుగడ్డ కొన్ని ముక్కలు మరియు బయట దొరికే కొన్ని ఎండినవి మరియు పచ్చి ఆకులు.

ప్రక్రియ :-

1. ప్లేట్‌లో ఏవైనా కొన్ని పోస్టర్ రంగులను పోయాలి.

2. తెల్లటి వస్త్రమును తీసుకొని ఒక సమతుల్యమైన స్థలం పైన పరచండి. ఎక్కడా మడతలు పడకుండా చూసుకోవాలి.

3. ఇప్పుడు బెండకాయ, క్యాప్సికం, ఆలుగడ్డలను తీసుకొని వాటిని మధ్యలో నుండి కట్ చేయండి.

4. పెయింటింగ్ బ్రష్‌తో రంగును తీసుకొని కట్ చేసిన కూరగాయల ముక్కలపై మంచిగా రంగును పూయండి.

5. ఇప్పుడు రంగు అద్దిన కూరగాయ ముక్కలను తెల్లటి వస్త్రముపై నచ్చిన డిజైన్లుగా అద్దాలి. వస్త్రముపై సరిగ్గా రంగు అంటేలా జాగ్రత్త తీసుకోవాలి.

6. మీ డిజైన్లను ఇంకా ఆకర్షణీయంగా తయారు చేయడానికి ఆకులను కూడా ఉపయోగించవచ్చు.

**ఇది మీకు తెలుసా?**

వృక్షజాలం మరియు జంతుజాలం నుంచి తయారైన రంగులను బట్టలపై వేయడానికి ఉపయోగించేవారు. రసాయన పదార్థాలతో రంగులు వేయడం 1856లో మొదలైంది.

**కఠిన పదాలు :** సమాపనాలు, టెక్స్‌టైల్, బ్లాక్ ప్రింటింగ్, దయింగ్, ముద్రణ, వస్త్రాలు, అలంకరణ, డిజైన్, పెయింటింగ్, స్పర్శ, ఆకర్షణీయమైన, నునుపుతనం